## ఎమర్జెన్సీని తలపించేలా కాంగ్రెస్ పాలన : మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపించేలా ఉందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బిఆర్‌ఎస్‌లో ఉన్నాటా..కాంగ్రెస్‌లో చేరినట్టా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పై ప్రశ్నించిన ప్రతిసారి సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఏదో ఒక హైడ్రామాకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. విపక్ష పార్టీ ఎమ్మెల్యేపై దాడి చేయించిన సిఎం శాంతి భద్రతల పేరెత్తడం విడ్డూరంగా ఉందన్నార. రుణమాఫీ, వరదల పై ప్రశ్నిస్తే ప్రజల దృష్టిని మరల్చేందుకు సరికొత్త నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ నేతలు అంటే సిఎంకు వణుకు పుడుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ అనాటి ఎమర్జెన్సీ రోజులను రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఆరోపించారు. కౌశిక్‌రెడ్డి నివాసంపై దాడి చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే ప్రజాప్రతినిధులపై దాడులు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ పేరును చెడగొట్టేల ప్రవర్తిస్తామంటే బిఆర్‌ఎస్ చూస్తూ ఉరుకోదని హెచ్చరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## విఘ్నేశ్వరుని అనుగ్రహంతో అందరూ సుభిక్షంగా ఉండాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



విఘ్నేశ్వరునికి పూజలు చేస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లా కేంద్రంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శనివారం దర్శించుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కార్యం చేసిన ప్రథమ పూజ విగ్నేశ్వరున్ని పూజిస్తామని..అన్ని కార్యాలు నిర్విఘ్నంగా సాగాలని ప్రార్థిస్తామన్నారు. విగ్నేశ్వరుని అనుగ్రహంతో అందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. పట్టణంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో వినాయకున్ని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు ఉన్నారు.

**పిల్లల చదువే ఒక అస్థి భావన తల్లిదండ్రుల్లో వచ్చింది**

పిల్లలను బాగా చదవించడమే ఒక అస్థి భావన తల్లిదండ్రుల్లో వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కన్వీన్షన్‌లో ట్రెస్మా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గురు పూజత్సోవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్య విషయంలో తల్లిదండ్రులు రాజీపడడం లేదన్నారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనిని ప్రైవేటు విద్య సంస్థలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ పిల్లలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని తెలిపారు. మన కుటుంబం..మన ఊరు.. మన రాష్ట్రం..మన దేశం పై ఆలోచన వచ్చేలా పిల్లల్లో మార్పు తేవాలన్నారు. కార్యక్రమంలో ట్రెస్మా, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణం..ఎస్సీకాలనీ వాసులకు శాపం...!

**-రోడ్డు వేసి కల్వర్టులు తొలగించిన కాంట్రాక్టర్**
**-అధికారులు,కాంట్రాక్టర్‌ల అనాలోచిత నిర్ణయం వల్లే నీళ్లల్లో కాలనీ**
**-సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని వైనం**



గతంలో కురిసిన వర్షానికి చెరువును తలపిస్తున్న ఎస్సి కాలనీ

**హుస్నాబాద్,సెప్టెంబరు 14,ప్రభాతవార్త**
జాతీయ రహదారి నిర్మాణం ఎస్సి కాలనీ వాసులకు శాపంగా మారింది.కాంట్రాక్టర్ అనాలోచిత నిర్ణయం,అధికారుల నిర్లక్ష్యం వల్ల కాలనీకి చెందిన కుటుంబాలు ఇంట్లో నుండి బయటకు వెల్లలేని పరిస్థితి నెలకొంది.వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి నుండి సిద్దిటపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి నెంబర్ 765 డిజి పనులు ప్రారంభమై దాదాపు 80శాతం వరకు పనులు పూర్తయిన విషయం తెలిసిందే.అయితే ఈ రహదారి నిర్మాణంలో ఎల్కతుర్తి నుండి సిద్దిటపేట వరకు దాదాపు 130 వరకు కల్వర్టులు ఉండగా అందులో ఇప్పటికే సగం కంటే ఎక్కువే పూర్తయినట్లు అందిన సమాచారం మేరకు తెలుస్తోంది.ఇదిలా ఉంటే కోహెడ మండలం సముద్రాల గ్రామం ఎస్సి కాలనీ శివారులో ఎన్నో ఏండ్లుగా ఉన్న రెండు కల్వర్టును రహదారి పనుల్లో తొలగించిన అధికారులు,కాంట్రాక్టర్ ఇక్కడి నీరు భయటకు వెళ్లేందుకు మళ్లీ కల్వర్టు నిర్మించకపోవడంతో చిన్న పాటి వర్షం కురిసినా కాలనీ మొత్తం నీటిలో మునిగి పోయి చెరువును తలపిస్తోంది.ఈ దారిలోని ప్రజలకు కనీసం నడిచేందుకు సిసిరోడ్డు కూడా లేకపోవడం ఒక సమస్య అయితే అనాలోచిన నిర్ణయం వల్ల తొలగించిన రెండు కల్వర్టుల నుండి భయటకు వెళ్లాల్సిన నీరు కాలనీలో ఉన్న వారి ఇండ్లలోకి వస్తున్నాయని తేలిక పాటి వర్షం కురిసినా వారు ఇంట్లో నుండి భయటకు వెళ్లలేని దౌర్భాగ్యపు స్థితి నెలకొందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేలిక పాటి వర్షాలు పడ్డప్పుడే కాలనీ నీటిలో మునికి నీరు భయటకు వెల్లలేని పరిస్థితి ఉందనిజాతీయ రహదారి అధికారులకు సమాచారం ఇచ్చినా వర్షాలు తగ్గాక వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెబుతున్నారు తప్పితే వచ్చి సమస్య పరిష్కరించిన పాపాన పోవడం లేదని,తామంతా రెక్కాడితే కాని దొక్కాడని పేద కుటుంబాలకు చెందిన వారమని తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక వర్షాలు పడ్డ ప్రతీ బిక్కు,బిక్కు మంటూ జీవి స్తున్నామని ప్రభాతవార్త ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ విషయాన్ని కాలనీలో ఉన్న కొంత మంది యువత జాతీయ రహదారి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడంతో తమ గ్రామ కార్యదర్శి దృష్టికి తీసు ఎల్లగా వారు వర్షం నీరు భయట కు వెళ్లేందుకు తాత్కాలికంగా రోడ్డు పక్కన ఉన్న మోరీలోకి రంధ్రం చేయించారు తప్పితే పూర్తి స్థాయిలో సమస్య పరిస్కరించలేక పోయారని వాపోయారు.

**జాతీయ రహదారి అధికారులు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు....**
**సముద్రాల గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి...**

ఎస్సి కాలనీలోని సమస్యపై ప్రభాతవార్త పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా జాతీయ రహదారి పనుల నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనుల్లో గ్రామంలోని కాలనీలో ఉన్న రెండు కల్వర్టులను అధికారులు తొలగించడం వల్ల ఎస్సి కాలనీలోని రెండు వార్డులు పూర్తిగా జలమయవుతున్న విషయం వాస్తవమేనని,ఈ సమస్యను కాలనీ వాసులు తన దృష్టికి తీసుకురాగానే జాతీయ రహదారి ఎఈ అనురాగ్,డిఈఈ మనోహార్‌లకు సమస్యను వివరించేందుకు ఫోన్ లో సంప్రదించగా వారు కనీసం ఫోన్ లిఫ్టు చేయడం లేరని, వాట్సప్‌లో ఫోటోలు సమస్య పంపిస్తే వర్షాలు తగ్గుముకం పట్టాక వచ్చి పరిష్కరిస్తామని మెసేజ్ చేస్తున్నారు తప్పితే పనులు చేయడం లేరని పంచాయతీ కార్యదర్శి తిరుపతి చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ విషయంలో చొరవ తీసుకుని గ్రామంలోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

**అధికారులకు దళితుల సమస్యలు పట్టవా....!?**
**ఎస్సి రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వినర్, జాతీయ మాల మహానాడు కార్యదర్శి ఆరే కిశోర్....**

రోడ్డు విస్తరణ పనుల్లో అధికారుల నిర్లక్ష్యం కల్లకు కట్టినట్లు కనిపిస్తోందని ఎస్సి రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వినర్,జాతీయ మాల మహానాడు సముద్రాల గ్రామ ప్రధాన కార్యదర్శి ఆరే కిషోర్ మండిపడ్డారు.రోడ్డు నిర్మాణం విషయంలో అధికారుల నిర్లక్ష్యానికి కల్వర్టుల నుండి భయటకు వెళ్లాల్సిన వర్షం నీరు దళితుల ఇండ్లలోకి వస్తుందన్నారు.ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందిచి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## పౌష్టికాహారంతోనే తల్లిబిడ్డలు రక్షణ



సముద్రాల అంగన్‌వాడీలో పోషణమాసం వేడుకల దృశ్యం

**హుస్నాబాద్(కోహెడ ), సెప్టెంబరు14, ప్రభాతవార్త :**
తల్లి,బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే వారికి పౌష్టికాహారమే అందించాలని అంగన్‌వాడీ టీచర్ కనగండ్ల ముత్యాలు అన్నారు.శనివారం రోజున కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో జాతీయ పోషణమాసం సందర్భంగా గ్రామంలోని మహిళలు, గర్భిణస్త్రీలు,బాలింతలకు పౌస్టికాహారం పై ఆశా కార్యకర్తలతో కలసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహార లోపాన్ని ఎక్కువగా పిల్లలు, గరి ్భణీలు,బాలింతలలో ఎక్కువ చూస్తుంటామని దీనిని నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోషణమాస కార్యక్రమాన్ని ప్రతీ ఏటా సెప్టెంబరు నెలలో నిర్వహిస్తుందని గుర్తు చేశారు.ఈ పౌష్టికాహా రం, పౌస్టికాహారం తీసుకోకుంటే జరగే అనర్థాల గురించి ప్రతీ మహిళ అవగాహన కలిగి ఉండాలన్నా రు.పిల్లలు,బాలింతలు,గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రభుత్వ ధ్యేయం అని,అందుకే అంగన్ వాడీ కేంద్రాల ద్వార ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పౌస్టికాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి,ఆశా వర్కర్ యాదలక్ష్మి, పాటు గర్భిణీస్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

**-జిల్లా ఇంటర్ విద్యాధికారి మాధవి**



విద్యార్థులను అభినందిస్తున్న ఇంటర్ విద్యాధికారి మాధవి

**రామాయంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ః**
ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని మెదక్ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి చెప్పారు. శుక్రవారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి సబ్జెక్టుపై విద్యార్థి పూర్తి అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ప్రశాంత వాతావరణంలో కళాశాల ఉండడం ఎంతో అభినందనీయమని ఆమె చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో మెరుగైన వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఇంటర్మీడియట్ స్థాయి అని తెలిపారు. ప్రతి విద్యార్థి అంకితభావంతో చదువుకోవాలని సూచించారు. అనంతరం విశిష్ట అతిథిగా పాల్గొన్న రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. నేటి సమాజంలో ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి జీవితానికి స్వస్తి పలికి ఉన్నత లక్ష్యంతో ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకుండా, లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఇట్టి విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కళాశాలలో అనుభవం గల అధ్యాపకులు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత ఏడాది కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. పట్టణానికి చెందిన నాగభూషణం చారి దంపతులు, విద్యార్థులకు అన్నప్రసాదం అందజేశారు. వారిని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి, చేగుంట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, అన్నప్రసాద దాతలు నాగభూషణం చారి, వేణు, రుచిత, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగూర్‌లో ప్రారంభమైన విద్యుత్ ఉత్పత్తి

**-3962 మిలియన్ యూనిట్స్ టార్గెట్**



సింగూర్ డ్యాం దృశ్యం



జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం దృశ్యం

**పుల్కల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**
అక్టోబరు 5వ తారీఖు నుంచి సింగూర్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని అధికారులు ప్రారంభించారు. సింగూరు ప్రాజెక్టు పంటలకు సాగు నీరు అందించడంతో పాటు ప్రజల దాహార్తిని తీరుస్తూ జిల్లాలోని ప్రజలకు తలమానికంగా నిలోస్తోంది సింగూరు ప్రాజెక్టు. ప్రాజెక్టు దిగువన ఉన్న 40వేల ఎకరాలకు పంటల సాగుకు సాగు నీరు అందిస్తూ అన్నదాతలకు ఆసరాగా, వేలాది మంది దాహార్తిని తీరుస్తూ ప్రజల గొంతులు ఎండకుండా చేస్తూ, పర్యాటుకులతో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ కడుపు నింపుతున్న సింగూరు ప్రాజెక్టు అందరికి తలమానికంగా ఉందనడం అతిశయోక్తి కాదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సంగారెడ్డి జిల్లాలోని పుల్కల్ మండలంలో సింగూరు ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు సామర్థ్యం 29517 టీఎంసిలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 29827 టీఎంసిలుగా నిల్వ ఉంది.

**-కొనసాగుతున్న పవర్ జనరేట్...**

ప్రాజెక్టు నీటితో పంటల సాగు, ప్రజల దాహార్తి తీర్చడంతో పాటు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రాజెక్టు పరిసరాల్లో 1999-2000లో ప్రారంభించారు. ప్రాజెక్టు నీటితో నిండుకుంటే విద్యుత్ ఉత్పత్తి చేస్తూ వస్తున్నారు. ఈ నెల 5న జల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. ప్రాజెక్టు నుంచి నిత్యం 3వేల క్యూసెక్కుల నీటిని వదులుతూ 2 టార్బన్‌ల ద్వార ఇప్పటి వరు 3962 మిలియన్ యూనిట్స్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లు జెన్‌కో అధికారులు తెలిపారు. ఏప్రిల్ నుంచి మార్చి వరకు 2023-24లో 10.77 మిలియన్ యూనిట్స్ విద్యుత్ ఉత్పత్తి నమోదయిందని జెన్‌కో సీఈ రమేష్‌బాబు తెలిపారు. ఈ సంవత్సరం సుమారుగా 15 నుంచి 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

**-వేలాది మందికి దాహార్తి తీరుస్తూ...**

సింగూరు ప్రాజెక్టు పంటల సాగుకు సాగు నీరు అందించడంతో పాటు ప్రజల దాహార్తిని తీరుస్తోంది. ప్రాజెక్టు నుంచి నెలకు హైద్రాబాద్ వాటర్ సప్లయ్ ద్వార 0.3 టీఎంసిలు, మిషన్ భగీరథ ద్వార 0.2 టీఎంసిలు అందిస్తూ వేలాది మంది దాహార్తిని తీరుస్తోంది. హైద్రాబాద్ వాటర్ సప్లయ్ ద్వార ఓడిఎఫ్, బీడిఎల్, పటాన్‌చెరు, కూకట్‌పల్లి, శంకర్‌పల్లి ప్రాంతాలకు బుసారెడ్డిపల్లి వద్ద మిషన్ భగీరథ ప్లాంట్ ద్వారా సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. పెద్దారెడ్డిపేట వద్ద మిషన్ భగీరథ 2ప్లాంట్‌ల ద్వార అందోల్, నారాయణఖేడ్, నర్సాపూర్ నియోజకవర్గాలకు, మరో ప్లాంట్ ద్వార నిజామాబాద్ జిల్లా పరిధిలోని కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ తదితర నియోజకవర్గాల ప్రజల దాహార్తిని తీరుస్తోంది.

## బైక్‌ల దొంగ అరెస్టు

**-18 బైక్‌లు స్వాధీనం చేసుకున్న పోలీసులు**
**-ఇద్దరు నిందితులు రిమాండ్**
**-జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి**



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి

**శివ్వంపేట, సెప్టెంబర్14 ప్రభాతవార్త:**
18 ద్విచక్ర వాహనాలను దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితుడు జల్సాలకు అలవాటు పడి ఇళ్ల ముందు పార్కింగ్ చేసిన, రోడ్ల ప్రక్కన పార్కింగ్ చేసిన బైక్‌లను దొంగలించుకుంటూ తక్కువ ధరకు అమ్ముతున్నారని శివ్వంపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డికి నమ్మదగిన సమాచారం మేరకు గుర్తించామని, దొంగతనానికి పాల్పడిన వ్యక్తి శివ్వంపేట మండలంలోని రూప్ల తండా గ్రామ పంచాయితీకి చెందిన జర్పుల మోహన్‌ను గుర్తించామని అన్నారు. గుర్తించిన వ్యక్తిని ఆరా తీయగా దొంగలించిన వాహనాలను తక్కువ ధరకు నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎర్ల నరేష్‌కు ఐదు బైక్‌లు అమ్మానని నిందితుడు చెప్పగా పూర్తిస్థాయిలో విచారించగా మొత్తం 18 ద్విచక్ర వాహనాలను దొంగలించానని ఒప్పుకున్నారు. దొంగలిచ్చిన 18 ద్విచక్రవాహనాలను సీజ్ చేసి ఏ1 నిందితుడిగా జర్పుల మోహన్, ఏ2 నిందితుడిగా ఎర్ల నరేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెకంట్‌రెడ్డి, తూప్రాన్ సీఐ కృష్ణ, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ తిరుమలేష్, పోలీస్ సిబ్బంది అన్నారు.

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు అభయ యాప్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజుగౌడ్

**కొమురవెల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
కొమురవెల్లి పోలీసు స్టేషన్ పరిధిలోన ఆటో డ్రైవర్లకు, క్యాబ్ డ్రైవర్లకు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకవచ్చిన అభయ యాప్‌పై ఎస్ఐ రాజుగౌడ్ శనివారం అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు రూ.300 చెల్లిస్తే యాప్ స్టిక్కర్, డ్రైవర్‌కు రూ. లక్ష బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఆటో డ్రైవర్ పూర్తి వివరాలు పోన్, ఆటో నంబరు నమోదు చేసి ఉంటాయన్నారు. ఈ వివరాలు ఉన్న స్టిక్కర్‌ను ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కనిపించే విధంగా అతికిస్తారని తెలిపారు. వీటిని జిపిఎస్ సిస్టం ద్వారా పోలీసు కంట్రోల్‌లోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేస్తారని తెలిపారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలకు రక్షణగా ఈ యాప్ పని చేస్తుందన్నారు. డ్రైవర్‌పై ఏద్దైనా అనుమానం ఉంటే అభయ యాప్‌ను ఫోన్‌లో స్కాన్ చేసేస్త వాటి వివరాలు పోలీసులకు చేరుతాయని వెంటనే పోలీసులు అప్రమత్తమై ఘటనా స్థలానికి చేరుకొని మహిళలను రక్షిస్తారని ఎస్ఐ వివరించారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ అన్నారు. మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తం,అంజయ్య, శ్రీనివాస్‌లు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొగా శనివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ వారికి సీఎం సహాయనిధి రూ.73,500 రుపాయల చెక్కులను వారికి అందించారు. మధు సుధన్, శేఖర్‌లు అన్నారు.

## తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకులు : అడిషనల్ ఎస్‌పి విశ్వప్రసాద్



ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానిస్తున్న అడిషనల్ ఎస్‌పి విశ్వప్రసాద్, డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

**జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:**
తల్లిదండ్రులు తమ పిల్లలకు మార్గదర్శులని, పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంటుందని ఐసి కార్యాలయ అడిషనల్ ఎస్‌పి విశ్వప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని బసవ మండపంలో 10, ఇంటర్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నియోజకవర్గ లింగాయత్ సమాజ్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వప్రసాద్ విద్యార్థులకు అవార్డును, బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా విశ్వప్రసాద్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు చాల కీలకమని గుర్తు చేశారు. విద్యార్థులు పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు క్రమ శిక్షణతో మెలిగేలా చొరవ తీసుకోవాలన్నారు. చదువు ఉంటే ఏద్దైన సాధించడం సులభమవుతుందన్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి సల్పాలన్నారు. డెస్‌పి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల సూచనల మేరకు నడుచుకున్న విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయం కావడం తథ్యమన్నారు. కార్యక్రవంలో పట్టణ సిఐ శివలింగం, జిల్లా లింగాయత్ సమాజ్ అధ్యక్షులు మధుశేఖర్, న్యాయవాది బసవరాజ్, రాష్ట్రీయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌పాటిల్, నియోజకవర్గ అధ్యక్షులు శరణప్ప, లింగాయత్ సమాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వినయపాటిల్, లింగాయత్ సమాజ్ నాయకులు రేకుల్లి సుభాష్, అశోక్ చంద్ర, మాణిక్ ప్రభు పాటిల్, లింగాయత్ సమాజ్ ఉద్యోగులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## అడవి పందుల భీభత్సం



అడవి పందుల దాడిలో నాశనం చేసిన పోలం

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:**
అడవి పందుల వల్ల తమకు కంటిమిద కునుకు లేకండా పోతుందని మండల పరిధి మల్లుపల్లి రైతులు ఆవేదన చేందుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పంట పోలాలపై దాడి చేస్తున్నాయన్నారు. వర్షాలు కురవడంతో గ్రామానికి చెందిన రైతు లక్ష్మణ్ తనకున్న రెండెకరాలలో వరి పంటను సాగు చేస్తున్నాడు. వరి పంట పోట్టకు వచ్చిన సమయంలో తన రెండు ఎకరాలలో వరి పంటను అడవి పందులు పూర్తిగా ధ్వంసం చేశాయి. 15 రోజుల్లో పంట చెతికి వచ్చేదని, ఇలాంటి సమయంలో పంట ధ్వంసం అవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పంటకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని ఆందోళన చెందుతున్నాడు.

## దివ్యాంగుల పరిరక్షణ చట్టం-2016 కోసం సీతారామ్ ఏచూరి కృషి



సీతారామ్ ఏచూరీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేశ్‌గౌడ్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** దివ్యాంగులు, సకలాంగులకు సమానస్థాయి కల్పించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి సిపిఎం జాతీయప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరీ అని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేశ్‌గౌడ్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ద డీఫ్(డిఎస్‌డి) రాష్ట్ర కార్యాలయంలో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దివ్యాంగుల పరిరక్షణ చట్టం-2016 పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం కోసం కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. కార్యక్రమంలో డిఎస్‌డి సభ్యులు ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల శ్రీనివాస్‌గుప్తకు బెదిరింపు కాల్

**గోషామహల్, సెప్టెంబర్ 14ప్రభాతవార్త:**
ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాలశ్రీనివాస్‌గుప్తకు రెండవ సారి చంపేస్తామని ఫోన్‌లో బెదిరిస్తున్నట్లు అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండు నెలలక్రితం బెదిరించాగా, అప్పట్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తిరిగి గత మూడు, నాలుగు రోజుల క్రితం కూడా బెదిరింపుకాల్ వస్తున్నాయన్నారు. ఫోన్‌లో బెదిరించి తన కుటుంబసభ్యులను కూడా చంపేస్తామని బెదిరించినట్లు వాపోయారు. రెండు నెలల నుంచి ఐదు, నుంచి ఆరు సార్లు ఫోన్‌లో బెదిరింపు కాల్ వచ్చాయన్నారు. ముందు జాగ్రత్త చర్యగాస్థానిక అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈసందర్భంగా బోనాల శ్రీనివాస్‌గుప్తకు ఎక్కడ నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని పోలీసులు కాల్ డేటాను సేకరిస్తున్నారు. తన కుటుంబ సభ్యుల పేర్లతో సహా బెదరిస్తున్నట్లు ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త తెలిపారు.

## మంత్రుల కమిటీకి వ్యతిరేకంగా సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

**సైఫాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ కోసం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కమిటీని వేయడాన్ని వ్యతిరేకిస్తూ అనేక మంది దళితులు శనివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ, ప్రధాని, రాష్ట్ర మంత్రుల చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మంత్రుల కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను, మంత్రులను, ప్రజా ప్రతినిధులను దళితులు అడుగడుగున అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. దళితులు రాజ్యాధికారంలోకి రాకుండా ఉండేందుకే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కుట్ర పన్ని వర్గీకరణ చిచ్చుపెట్టాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.అశోక్, సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, మాల మహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు రోజాలీలా, భూపల్లి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
కాచిగూడ డివిజన్‌లోని బర్కత్‌పురా హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కు లో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో హైడ్రా చర్యలను స్వాగతిస్తున్నాం

### -పద్మావతి నగర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:**
అక్రమార్కులను దడపుట్టిస్తున్న హైడ్రా చర్యలను తాము స్వాగతిస్తున్నామని పద్మావతినగర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, షభ్యులు రామకృష్ణ, సుధాకర్‌గౌడ్, తనూజ, గాయత్రి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ గ్రామంలో 24 ఎకరాల్లో గ్రామపంచాయితీ పర్మిషన్ ప్రకారం 293 ప్లాట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తదనంతరం ప్లాట్లు కొన్న యజమానులు పద్మావతినగర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌గా ఏర్పడటం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్లాట్ల యజమానులకు ప్లాట్లను వెళ్ళి చూసుకొని వస్తుండటం జరిగిందన్నారు 2006 సంవత్సరంలో లేఅవుట్‌లోకి వెళ్లకుండా కాటసాని రాంభూపాల్‌రెడ్డి , ఉమామహేశ్వరమ్మ, రమేష్ అనే వ్యక్తులు అక్రమంగా గోడను నిర్మించి తమ ప్లాట్లలోకి వెళ్లకుండా భయభ్రాంతులకు గురిచేసేవారని ఆరోపించారు. అప్పటినుంచి అసోసియేషన్‌కి వారికి మధ్య గొడవలు జరుగుతుండేవన్నారు. ఈవిషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చసినా తమకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన హైడ్రా అట్టి స్థలం బఫర్‌జోన్‌లో న్నట్లు గుర్తించి కూల్చివేయడం జరిగిదని తెలిపారు. దీంతో తమ సమస్య తీరిపోయిందని కానీ సదరు వ్యక్తుల నుంచి తమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మన దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవి

### -రాజేష్ కుమార్ అగర్వాల్



పూజలు నిర్వహిస్తున్న ప్రముఖ వ్యాపారి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్

**మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :**
మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని ప్రముఖ వ్యాపారి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కాటేదన్‌లోని శ్రీ మాతా మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వరునికి రాజేష్ కుమార్ అగర్వాల్ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో సంతోష్ గౌడ్, దినేష్ షా, బాబులాల్ పవార్, సౌరబ్ బైద్, శుభం మహరాజ్, సుచిత్ జైన్, బబ్బాన్ యాదవ్, లింగారెడ్డి, వెంకి మేదిరాజ్, అజయ్ సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



సూర్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి



అంకుశాపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేసిన ఘట్‌కేసర్ సీఐ సైదులు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్



చాకలిదానిగుట్ట తండాలో భక్తులకు అన్నదానం చేస్తున్న గబ్రుచౌహాన్ దంపతులు

# గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** గణనాథుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని జనగామ ఎమ్మెల్లే పల్లారాజేశ్వర్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి శనివారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్య యూత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ యువ తకు ఆదర్శంగా నిలవడం హర్షణీయమని అన్నారు. మిగతా యువ జన సంఘాలు వారిని ఆదర్శంగా తీసుకోని సమాజప్రగతికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, యంజాల బాస్కర్, బి.సత్తిరెడ్డి, కేఎం.రెడ్డి, నల్లవెల్లి మురళి, లక్ష్మణ్ యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్జాల్‌లో భవాని మాత ఆలయంలో..**

**తలకొండపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భవాని మాత ఆలయంలో నెలకొల్పిన ఘననాథునికి అర్చకులు యాదగిరి నరసింహయ్య శాస్త్రి మాజీ ఎంపిటిసి శ్రీనివాస మూర్తి కుటుంబ సభ్యులు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘననాథుడికి పూజలు నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ అనంతరం కేశంపేట మండలం లేమామిడి గ్రామంలోగల శివాలయంలో మఠం శంకరయ్య గారి ఆధ్వర్యంలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబాజీ నాయకులు తిరుపతి రెడ్డి విజయ్‌కుమార్ చంద్రయ్యగౌడ్ చెన్నయ్య గోపాల కృష్ణ రవిచారి తదితరులు పాల్గొన్నారు.

**అంకుశాపూర్‌లో వినాయకుడికి సీఐ పూజలు**

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సీఐ సైదులు పూజలు చేశారు. అంకుశాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పోచయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఘట్‌కేసర్ సీఐ సైదులు విచ్చేసి స్వామివారికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. యువత భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు చేయడం మంచి జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సీఐ సైదులుకు స్థానిక వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకుడు మాజీ ఎంపీటీసీ కరుణాకర్, ఎమ్మార్పీస్ మండల నాయకుడుకప్పరగల్ల ఆంజనేయులు, యువజన సంఘం అధ్యక్షుడు పోచయ్య, సభ్యులు ఉషిగల్ల ప్రకాశ్, రాజు, జి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**చాకలి దానిగుట్ట తండాలో ..**

**నందిగామ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని కాంగ్రెస్ సీనియర్ నేత గబ్రు చౌహాన్ అన్నారు. శనివారం నందిగామ మండలం చాకలి దానిగుట్ట తండాలో నెలకొల్పిన వినాయకుడికి గబ్రు చౌహాన్ దేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గబ్రు చౌహాన్ భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. ఆహారం లేకపోతే జీవితమే లేదని అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ పిఎసిఎస్ చైర్మన్ తోట రాజగోపాల్ మాజీ ఎంపిటిసి-2 దేపల్లె కుమార్‌గౌడ్ మండల ఎస్టిసెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్ నాయకులు రూప్‌సింగ్ లింబియా నాయక్ హేమర్ నాయక్ శంకర్‌నాయక్ జ్ఞానేశ్వర్ చందర్ ఎం రవీందర్ నవపేట్ రవీందర్‌గౌడ్ కారోబార్ శ్రీనునాయక్ గిరిజనులు తాండవాస్తులు అభిమానులు పాల్గొన్నారు.



**గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..**

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కూరగాయల మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండోవార్డు కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ దౌల్తాబాద్ జెడ్పిటిసి కోట్ల మైపాల్ రఘవేందర్ రెడ్డి రాజశంకర్ వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తాటిగడ్డ తాండాలో లడ్డు దక్కించుకున్న రెడ్యానాయక్ దంపతులు

## వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### లడ్డును దక్కించుకున్న జటావత్ రెడ్యా నాయక్

**నందిగామ, సెప్టెంబర్ 14,(ప్రభాతవార్త):** శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ మండలం తాటిగడ్డ తండాలో బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడికి శనివారం మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ -లత దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వినాయకుని కోరుకున్నారు. అనంతరం జరిగిన లడ్డు వెలం పాటలో తాటిగడ్డ తండాకు చెందిన జటావత్ రెడ్యా నాయక్ రూ.1,30,500లకు లడ్డు దక్కించుకున్నారు. ఈవేడుకల్లో రాందాస్‌నాయక్ ఆనంద్‌నాయక్ రెడ్యా బిచ్చ నాయక్ విజయ్‌నాయక్ బటావత్ లక్ష్మణ్‌నాయక్ గణేష్ నాయక్ శ్రీను నాయక్ ఈట సోమ్లా నాయక్ రాంమోహన్ నాయక్ నరేష్, ధనరాజ్ పరుశురాం లచ్చనాయక్ కారోబార్ శ్రీనివాస్ గిరిజనులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయకుడి నిమజ్జనం

### చటాన్‌పల్లి వినాయక లడ్డు 1,25,011



లడ్డుకు దక్కించుకున్న నక్కల అశోక్ గౌడ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 14) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు చటాన్‌పల్లిలో భక్తి శ్రద్ధలతో కొలువుదీరిన వరసిద్ధి వినాయకుడికి ఘనంగా నిమజ్జనం జరిగింది. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయకుడి చేతిలో పూజలు అందుకున్న లడ్డును వేలంపాటలో నక్కల అశోక్ గౌడ్ ఒక లక్షా ఇరవై ఐదు వేల పదకొండు రూపాయలకు దక్కించుకున్నారు. వినాయక ఉత్సవాలలో భాగంగా స్థానిక బీఆర్ఎస్ యువనేత నందారం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు శోభాయమానంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నందారం అశోక్ యాదవ్‌తో పాటు మహేష్, సంతోష్ , పేపర్ శివ, నాని, చందు, విఘ్నేష్, మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## త్వైక్వాండో క్రీడాకారుడికి అరుదైన గౌరవం

**తలకొండపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ త్వైక్వాండో క్రీడాకారుడు జె బాబులాల్‌కు అరుదైన గౌరవం లభించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సౌత్ జోన్ క్రీ డా పోటీలకు తెలంగాణ నుంచి బాబులాల్‌ను టెక్నికల్ డెలిగేట్‌గా ఎంపిక చేసింది. ఈ నెల 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు మహారా ష్ట్రలో జరిగే సౌత్ జోన్ 2 త్వైక్వాండో పోటీలకు బాబులాల్ సాంకేతిక ప్రతినిధిగా వ్యవహరించనున్నారు. సీబిఎస్ఈ స్పోర్ట్స్ హెడ్ మంజిత్‌సింగ్ ఈ మేరకు ఓ లేఖలో సమాచారం అందించారు. సిబిఎస్ఈ క్రీడా పోటీల కు టెక్నికల్ డెలిగేట్‌గా ఎంపికైన బాబులాల్ (జెబిఎల్)ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉమ్మ డి మహబూబ్‌నగర్ జిల్లా తైక్వాండో అధ్యక్షులుగా, సతీష్‌గౌడ్‌స్టేట్ ప్రెసిడెంట్, ప్రవీణ్‌కుమార్‌స్టేట్ సెక్ర టరీగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాయితి వెంకటరంగారెడ్డి వెం కటరెడ్డి గోలి సురేందర్‌రెడ్డి పల్లె వినయ్ తుల్జారెడ్డి ఆశప్ప శేఖర్‌యాదవ్ విజయ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ఘనంగా వినాయక నిమజ్జన ఊరేగింపు

**మేడ్చల్, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని కిందిబస్తిలో భీమ్‌సేన యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడి నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పూణే నాసిక్ డోల్, భజనలతో నిమజ్జన కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మణికంఠ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, సంతోష్, రాఘవేందర్, శంకర్, రామస్వామి పాల్గొన్నారు.



## భవాని నగర్ గణపతి మండపంలో ముగ్గుల పోటీలు

**కొత్తూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
కొత్తూర్ పురపాలకలోని భవాని నగర్ కాలనీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శుక్రవారం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో మహిళలు పాల్గొని తమ తెలివితేటలతో రకరకాల ముగ్గులు వేశారు. కాలనీవాసుల నుండి విశేష స్పందన లభించడంతో గణపతి మండపం వద్ద పండుగ వాతావరణం నెలకొలంది. ఈకార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ పాల్గొన్నారు. గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముగ్గుల పోటీలో మహిళలు వేసిన ముగ్గులను తిలకించి, వారి సృజనాత్మకతను ప్రశంసించారు. అనంతరం హేమదేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.... మహిళలు తమ సృజనాత్మకతతో అద్భుతమైన ముగ్గులు వేశారు. వివిధ రంగుల పిండి, సాంప్రదాయ ముగ్గులతో మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. ముగ్గుల రూపకల్పనలో ప్రతి ఒక్కరు తమ తమ ప్రత్యే కతను కనబర్చారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ సురేష్, ఎల్ఐసీ శేఖర్, అనిల్, వేణుగోపాల్, జీవన్, దర్శన్, యూత్ సభ్యులు వీరమోని నరసింహముదిరాజ్, ఎం.శ్రీను, వినయ్‌చారి, శివగౌడ్, ఇమ్రాన్, అవినాష్, అఖిలేష్‌గౌడ్, ఎం.నాని, వి.రఘు, కాలనీవాసులు ఉన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** సిఎం సహాయనిధి పేదలకు వరం లాంటిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి చెందిన బడక కార్తీక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని గ్రామానికిచెందిన యూత్‌కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ ఈవిషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి ద్వారా శనివారం 3 లక్షల రూపాయల ఎల్‌ఓసిని కార్తీక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ భాస్కర్ గౌడ్ జంగయ్య వెంకట్‌రెడ్డి ఎండి అమీర్ శ్రీశైలం మల్లయ్య ముత్యాలు చంద్రయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ గణనాథుడికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు



**అత్తాపూర్ సెప్టెంబర్14,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటి హాల్ లో ఏర్పాటు చేసిన గణనాథున్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ కార్యం చేసిన ప్రథమ పూజ విగ్నేశ్వరున్ని పూజిస్తామని..అన్ని కార్యాలు నిర్విఘ్నంగా సాగాలని ప్రార్థిస్తామన్నారు. విగ్నేశ్వరుని అనుగ్రహంతో అందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలను జరుపుకొని విజయవంతంగా ముగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ గౌడ్ ,మాధవ రెడ్డి, కుమార్ యాదవ్, శశి, సత్తయ్య, రాజు, చిరంజీవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

**శామీర్‌పేట, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త :**
రెవెన్యూ శాఖ ఉద్యోగుల సమస్యల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని రెవెన్యూ ఉద్యోగుల జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. శామీర్‌పేట మండల పరిధి తూంకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ల వెంకటరెడ్డి ఫంక్షన్‌హాలులో శనివారం రెవెన్యూ ఉద్యోగుల జెఏసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల కు అండగా ఉండాలనె భరోస కల్పించేందుకు గాను అదే విదంగా ఉద్యో గుల సమస్యలు తెలుసుకోవడం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసు కున్నామని తెలిపారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులు, టెక్నికల్ మేనే జర్లు, టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్ల సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోడల్స్

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూన వెంకటేశ్‌గౌడ్‌కు ఘన నివాళి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గపరిధిలోని గాజులరామారంకు చెందిన కూన వెంకటేశ్ గౌడ్ అంత్యక్రియాలు శోకతప్త హృదయాలమధ్య ఘననివాళి అర్పించారు. శుక్రవారం రాత్రి ఓ ప్రేవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా ఆయన స్వగ్రామమైన గాజులరామారం లో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణవాడిలో నివాముండే వెంకటేశ్‌గౌడ్ తనదైనగుర్తింపును సాధించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఆయన వ్యాపార, రాజకీయ రంగాలలో గుర్తింపుసాధించి మంచిగుర్తింపు తెచ్చుకున్నారు. కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, సీనియర్ నాయకులు, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, గాజురామారం కార్పొరేటర్, బిజెపి నాయకులు రావుల శేషగిరిరావు నివాళులు అర్పించారు. గాజులరామారం గ్రామంలోని ఆయన నివాసం నుండి ఆయన కుమారుడు కూన శ్రావణ్‌గౌడ్ ముందునడిచి పురవీధులగుండా అభిమానులు తరలిరాగా మల్లారెడ్డినగర్‌లోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. నగరంలోని సనత్‌నగర్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలనుండి శాసనసభ్యులుగా పోటీచేసి స్వల్ప తేడాతో ఓటమిపాలైన కూన వెంకటేశ్‌గౌడ్ వ్యాపారరంగంలో స్థానికంగా మంచిగుర్తింపు తెచ్చుకుని అందరికీ ఆపన్నహస్తం అందించి ఆదుకున్నారని కొనియాడారు. కూన వెంకటేశ్‌గౌడ్ మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు.

## హెబ్రోన్‌చర్చ్‌పై దుష్ప్రచారాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన క్రైస్తవుల ఆరాధ్య మందిరం హెబ్రోన్ చర్చ్‌కు సంబంధించి దుష్ప్రచారాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని పూర్వ ఎమ్మెల్సీ డి.రాజేశ్వరరావు, చర్చ్ ప్రతినిధులు జెసెఫ్ కురియన్, బ్రదర్ జాన్‌సుబ్బారెడ్డి హెచ్చరించారు. శనివారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో హెబ్రోన్ చర్చ్ ఆవరణలో హెబ్రోన్ చర్చ్‌కు చెందిన ప్రతినిధులు ఎంఎఫ్ పీటర్, ఎం.రూబెన్ ఫ్రాన్సిస్, ఆనంద్‌రాజ్, ఏసుపాదం, ప్రేమ్‌సాగర్, శామ్యూల్, జకరయ్య, ఎం.ఇమ్మాన్యుల్, పీటర్ రుబిన్ తదితరులు మాట్లాడారు. చర్చ్ సొసైటీ, ట్రస్ట్ ప్రతినిధులంతా ఏకతాటికిపైకి వచ్చి ఎటువంటి వివాదాలకు తావులేకుండా అందరు ఐక్యంగా ఉన్నామన్న సందేశాన్ని ఇస్తున్న తరుణంలో కొంత మంది మా ఐక్యతను చూసి ఓర్వలేకనే చర్చ్ ప్రతినిధులపై వివిధ రకాలుగా ఆరోపణలు చేస్తున్నారని, దీనిని తామంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న విధంగా చర్చ్ విషయం లో డబ్బు ప్రలోభాలకు ఎవరూ కూడా పాల్పడలేదని, ఇది పూర్తిగా సత్యదూ రమన్నారు. మాజీ ఎమ్మెల్యే డి.రాజేశ్వరరావు మాట్లాడుతూ తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారని, ఆరోపణలు చేసిన వారు నిరూపించాలని, ఒకవేల చేయకపోతే చట్టపరంగా తాను చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తాను మధ్యవర్తిత్వంతో అన్నిపక్షాల వారు బేషరతుగా కేసులను ఉపసంహ రించుకోవాలని విజ్ఞప్తి చేయడం, చర్చ్‌లో ఎటువంటి వివాదాలకు అవకాశం లేకుండా ఉండాలనే సంకల్పంతో ఉండేందుకు కృషి చేస్తుంటే ఈ విధంగా ప్రచారాన్ని చేయడం దారుణమన్నారు.

## తెలంగాణలో బీసీల రాజకీయ పార్టీ రాక తప్పదు : జాజుల



-శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన ముక్తి పార్టీ(బిఎంపి) తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, అంసోల్ మోహన్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:**
బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన అగ్రకుల పార్టీలు బీసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తునానయని, బీసీల రాజకీయ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడమే కాకుండా బీసీలను పోటీపడి అణచివేస్తున్నాయని, ఇలాంటి సమయంలో బీసీలు ఒక రాజకీయంగా వేదికను ఏర్పాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బహుజన ముక్తి పార్టీ(బిఎంపి) తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు, మూడు కులాలకే అధికారం పరిమితమైందని, మెజార్టిగా ఉన్న బీసీలను రాజ్యాధికారంలో కనీసం భాగస్వామ్యం చేయడం లేదని, ఇలాంటి సమయంలో బీసీలు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం బీసీ సిఎం ఎజెండాగా వచ్చే ఎన్నికల నాటికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కలుపుకుని బీసీలంతా రాజకీయ సంఘటితశక్తిగా ఏర్పడి గోల్కొండ కోటపై బీసీ జెడా ఎగరేస్తామని అన్నారు. బహుజన ముక్తి పార్టీ(బిఎంపి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఈవీఎంలను నిషేధించాలని, ఎందుకంటే మనుషుల ద్వారా లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఈవీఎంలను హ్యాక్ చేసే అవకాశం చాలా ఎక్కువగా ఉందని, ఓబీసీల కులాధారిత జనగణన చేయకపోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులను, అధికారాలను వారికివ్వడానికి నిరాకరించడానికి పాలకవర్గాలు కుట్రలు పాల్పడుతున్నాయని, ఈ విషయంపై లోతైన చర్చ జరగాలని అన్నారు. ఈ మహాసభల్లో పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు దాస్‌రామ్‌నాయక్, నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ విజేఆర్.నారగోని, ఆర్ఎంఎం జాతీయ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి ముఫ్తిమహ్మద్ ఫహీముద్దీన్, భారత్‌ముక్తి మోర్చ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షుడు వలిగి ప్రభాకర్, వి.ధర్మయ్య, సుతారి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో క్లాసికల్ డాన్సర్ సోనాలి అచార్యని సన్మానిస్తున్న మాజీ ఎంపి వేణుగోపాల్ చారి, దేవజ్ఞశర్మ, రమణరావు, తదితరులు



# ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి లక్షల్లో భక్తులు..

-ఇక ఒక్కరోజే దర్శనం కావడంతో శనివారం భారీగా భక్తుల రాక

-సోమవారం దర్శనం లేదని ప్రకటించిన నిర్వాహకులు

-మద్యాహ్నం ఒకటిన్నర గంటలలోపే నిమజ్జనానికి ఏర్పాట్లు

-నిమజ్జనానికి సన్నద్ధంగా ఉన్నామని ప్రకటించిన నగర పోలీస్ కమిషనర్



**పంజగుట్ట, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనానికి రోజులు దగ్గరపడుతున్న కొద్ది భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. ఇక్కడ వాతావరణం గమనిస్తే ప్రముఖ పుణ్యక్షేత్రం వద్ద హడావుడి, భక్తుల కోలాహలం ఎలా ఉంటుందో అలా కనిపించింది. ఉత్సవాల ఏడవరోజే మూడు లక్షల మందికిపైగా భక్తులు దర్శించుకుననట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి వరకు, ఆదివారం మాత్రమే దర్శనానికి అనుమతి ఇస్తామని నిర్వాహకులు, పోలీసులు ఇప్పటికే ప్రకటించారు. సోమవారం భక్తులకు దర్శనం ఉండదని తెలిపారు. వీకెండ్ కావడం, రేపు ఒక్కరోజు మాత్రమే దర్శనానికి అనుమతి ఉండడంతో శనివారం భక్తులు దర్శనానికి పోటెత్తారు. శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణనాధున్ని దర్శించుకున్నారు. లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్, లక్డీకపూల్ బస్టాండ్‌లు, మెట్రో స్టేషన్‌ల వద్ద జనసందోహంతో కిటకిటలాడిపోయింది. శనివారం శ్రీ సప్తముఖ మహా శక్తి గణపతి రూపంలో బడా గణేషుడి దర్శనం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఖైరతాబాద్‌లో గణేష్ ఉత్సవాలు మొదలై 70 సంవత్సరాలు అవుతుండగా, 70 అడుగుల గణేష్ విగ్రహం చూపరులను భక్తిరసంలో ముంచెత్తుతూ మరలా మరలా దర్శించుకునేలా చేస్తుందని పలువురు భక్తులు వ్యాఖ్యానించారు. ఆదివారం ఎక్కువ మంది భక్తులు వస్తారని ఊహించిన నిర్వాహకులు ఖైరతాబాద్ రైల్వే ట్రాక్, ఐమాక్స్, లక్డీకపూల్ నుంచి గణేష్‌ను దర్శించుకునేలా మరిన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు క్యూలైన్‌లలో ఎక్కువ సమయం ఉండకుండా త్వరితగతిన దర్శనం అయ్యేలా నిర్వాహకులు అధికారులతో సమన్వయం చేసుకోనున్నారు. సిటీ నుండి 15 వేల మంది బయట నుండి 10 వేలమంది పోలీసు ఫోర్స్‌ను గణపతి నిమజ్జనానికి రప్పించామని ఇప్పటికే నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ ప్రకటించారు. ప్రశాంతంగా నిమజ్జనానికి ప్రజలందరూ సహకరించాలని, 40 గంటల పాటు ఏకధాటిగా పోలీసులు తమ విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్న సురేష్‌రెడ్డి

**జీడిమెట్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

సాయిబాబా నగర్ పాండు బస్తీలో నీటి కొరత అలాగే పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు నీటి కొరత ఏర్పడుతుందని స్థానిక నాయకుల వినతి మేరకు నీటి సౌకర్యార్థం వెంటనే మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి తన సొంత నిధులతో బోర్ డ్రిల్ వేయించి బోర్ మోటార్‌ను అందించి శనివారం స్థానికులతో కలిసి బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ స్థానికులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నావంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటానని అన్నారు. పార్టీలకు అతీతంగా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం స్థానికులు గుడి కమిటీ సభ్యులు సురేష్‌రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, బస్తీ వాసులు పాండుగౌడ్, కృష్ణ, తిరుపతి, ప్రభాకర్, లక్ష్మి, శంకర్, కిషన్‌చారి, సుధాకర్, శ్రీశైలం, చాంద్‌బీ, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

పేదవారికి సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం కలుగుతుందని జియాగూడ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు మిత్ర కృష్ణ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవా లను పురస్కరించుకొని శనివారం మెహిదీపట్నం డివిజన్ పరిధిలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ సిబ్బందికి ఆయన దుస్తువులను అందజేసి మాట్లాడారు. మిత్ర అసోయేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు పేదింటి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుం దన్నారు. పేద విద్యార్థులకు చేయూత నిస్తూ, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అనేక మంది విద్యార్థులను ప్రోత్సహిస్తున్నానని తెలి పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మెహిదీ పట్నం డివిజన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి దుస్తువులను అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రతి ఒక్కరు పేద వారికి సహాయం చేస్తూ అండగా నిలవాలని కోరారు.

## బాలాపూర్ గణనాథుడిని సందర్శించిన డిజిపి



బాలాపూర్ గణేషునికి పూజలు చేస్తున్న డిజిపి జితేందర్, జిహెచ్ఎంసి కమీషనర్ ఆమ్రపాలి, పోలీస్ కమీషనర్లు సివి ఆనంద్, సుధీర్‌బాబు తదితరులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలం పాటల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ, విదేశాల్లో సైతం ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణనాథుడిని శనివారం తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) కమీషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్, రాచకొండ పోలీస్ కమీషనర్ జి.సుధీర్ బాబు, అడిషనల్ కమీషనర్ (ట్రాఫిక్) పి.విశ్వప్రసాద్ తదితరులతో కూడిన బృందం బాలాపూర్ గ్రామానికి విచ్చేసి అయోధ్య బాలరాముని మందిరం తరహాలో ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గణష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితు లు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గణనాథుడిని సందర్శించిన డిజిపి, కమీషనర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఉత్సవ సమితి తరపున వారిని శాలువాలతో సన్మానించి బాలాపూర్ గణేష్ మినీ లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డిసిపి సునీతారెడ్డి, ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ భూపతి, పలువురు పోలీసు, జిహెచ్ఎంసి అధికారులు, తదితరు లతో పాటు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**శోభాయాత్ర సాగే రహదారులను పరిశీలించిన డిపిజి**

బాలాపూర్ గణేషుని సందర్శించిన అనంతరం డిజిపి జితేందర్ పోలీసు, జిహెచ్ఎంసి అధికారుల బృందంతో కలిసి శోభాయాత్ర జరిగే రహదారులను పరిశీలించారు. సామూహిక గణేష్ నిమజ్జనోత్సవం రోజు బాలాపూర్ గణనాథుడు తరలి వెళ్ళే ప్రాంతాలను ఆయన పరిశీలించారు.

## భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు : జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఈనెల 17న జరిగే గణేష్ నిమజ్జనం కొరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి తెలిపారు. గణేష్ నిమ్జనానికి తీసుకువెళ్లే శోభాయాత్ర నుంచి నిమజ్జనం చేసే ప్రదేశం వరకు ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. రహదారి పొడవునా రోడ్డు మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్, ట్రీ ట్యూనింగ్ చర్యలు చేపట్టేందుకు పోలీసు, డిప్యూటీ కమిషనర్లు విద్యుత్ సిబ్బంది, యుబిడి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజినీర్లు కమిటీగా ఏర్పడి మండపం నిర్వాహకులు సూచన మేరకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా 73పాండ్స్ (కొలనుల)ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులోకి తేవడం జరిగిందని అందులో 27బేబీపాండ్స్, 24పోర్టబుల్ ,22 ఎస్కలేటర్ పాండ్స్ ఏర్పాటు చేయడం జరిగిదన్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు, శానిటేషన్ ,24గంటలపాటు ఉంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైన క్రేన్స్‌సిద్దంగా ఉన్నాయయని 73 పాండ్స్‌తోపాటు 5పెద్దచెరువుల వద్ద కూడా నిమజ్జనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సరూర్‌నగర్ పెద్దచెర్వు, జీడిమెట్ల ఫాక్స్‌సాగర్, బహదూర్‌పురా మిరాలం చెర్వు, కాప్రా ఊర చెరువులో కూడా నిమజ్జనం ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో ప్రత్యేకంగా గణేష్ నిమజ్జనానికి 172రోడ్డు పనులు, 36ట్రాన్స్‌పోర్టు , 140 స్టాటిక్‌క్రేన్, 295మొబైల్ క్రేన్ 160 గణేష్ యాక్షన్ టీమ్స్, 102 మిని టిప్పర్స్, 125 జేసీబిలు, ఎంగ్జేడ్ 308, మొబైల్ టాయిలెట్స్, తాత్కాలిక స్ట్రీట్‌లైట్లను ఏర్పాటు చేసినట్లు అవసరమైన చోట అన్నపూర్ణ భోజనకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

# అంతర్రాష్ట్ర రియాల్టర్ల ఆరాటం..చెరువుతో చెలగాటం..!

-నీరునిలిచిన ప్రాంతంలో నిర్మాణాలేమిటి

- మూడేళ్లనాటి చెరువుతో నేడు పోలికేదీ

-నీటికి అడ్డంగా బండ్‌కట్టి బలిచేసిందెవరు?

-బఫర్‌లో 30అడుగుల ఎత్తు మట్టెందుకు

-18ఎకరాల భూమిని ఎవరెత్తుకెళ్లినట్లు

-ఇరిగేషన్‌వారి లీలలు ఇంతింతకాదయా.!

## గొలుసుకట్టు చెరువుల గోస-7




మూడేళ్ల క్రితం వరకు నిండా నీటితో విస్తరించిన చెరువు (గూగుల్ ఫోటో)



చెరువుకు అడ్డంగా బండ్ కట్టి నీటిని నిలువరించిన దృశ్యం

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త** మూడేళ్ల క్రితం వరకు నిండ నీటితో కళకళలాడుతూ ముచ్చటగా కనిపించిన ఆ చెరువుపై ఒక అంతర్రాష్ట్ర రియలెస్టేట్ సంస్థ కన్నుపడింది.. బెంగళూరు కేంద్రంగా ఉన్న ఆ సంస్థ స్థానికంగావుండే మరో బడా నిర్మాణ సంస్థతో జతకట్టి చెరువును మింగేందుకు స్కెచ్ వేసింది.. గత ప్రభుత్వ పెద్దల చలువతో సుందరీకరణ పేరిట చెరువును దక్కించుకొని ఇష్టానుసారంగా చెలరేగిపోయింది.. వానాకాలంలో దాదాపు 20 అడుగుల లోతువరకు నీరుండే చోటనే చెరువుకు అడ్డంగా బండ్‌కట్టి ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లను కాంక్రీట్ మయం చేసింది.. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలాడినట్లుగా ప్రభుత్వ సంస్థలన్నీ కల్లుమూసుకోగా చెరువు చరిత్రనే లేకుండా చేస్తోంది.. 98ఎకరాల్లో ఉండాల్సిన చెరువు 80 ఎకరాలు కూడా లెక్కకురాని దుస్థితిలో మిగతా చెరువును ఎవరెత్తుకెళ్లారన్నది లెక్క తేలాల్సివుంది..

**నీరు పల్లమెరుగు..**

పదేళ్ల క్రితం హెచ్ఎండిఎ పరిధిలోని చెరువులన్నింటినీ సర్వేచేసి ఫెన్సింగ్ వేయడంతోపాటు ఆన్‌లైన్‌లో పెడుతామన్న అధికారులు ఆ బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించి పత్తాలేకుండా పోగా ప్రేమావతిపేట పెద్ద చెరువు శిఖం స్థలాన్ని రెండు 'రియల్' గద్దలు తన్నుకుపోతున్నాయి. మూడేళ్ల క్రితం వరకు ఉన్న ఉపగ్రహ చిత్రానికి, ప్రస్తుతం చెరువునీటిలో మట్టిపోసిన అనంతరం మారిన పరిస్థితికి పోలికే లేకుండా పోయింది. అప్పట్లో నీరు నిలిచిన ప్రాంతంలోనే ఇప్పుడు నిర్మాణాలు ఎలావస్తున్నాయన్న విషయమై అధికారులు నిజం చెప్పలేకపోతున్నారు. నిర్మాణ సంస్థలు చెరువును దత్తు తీసుకొని సుందరీకరణ పేరుతో చెరువుకు బండ్ నిర్మించి అక్కడినుంచి బఫర్‌జోన్ అని చెప్పుకుంటున్నాయి. ప్రస్తుతం బండ్‌కు అతి సమీపంలో చెరువులోవున్న కరెంటు పోల్స్ తీగల దగ్గరకు మునిగివున్న పరిస్థితి చూస్తే బండ్ నిర్మించిన స్థలంలో కనీసం 20 అడుగుల లోతుకు మట్టి నింపి ఆపై బండ్ ఏర్పాటుచేసినట్లు స్పష్టమవుతుంది. దీంతో పల్లానికి ప్రవహించాల్సిన నీరు బండ్ కారణంగా అక్కడికే ఆగిపోయింది.

**బఫర్‌జోన్‌ను బలిచేశారు..**

లక్షలాది క్యూబిక్‌మీటర్ల మట్టిని బఫర్‌జోన్‌లో నింపడంతో అధికారులు చెబుతున్న బఫర్‌జోన్ ప్రాంతంలోనే 30 అడుగులకు పైగా మట్టి పేరుకుపోయింది. బఫర్‌జోన్‌ను పార్కుకోసం చూపించుకోవచ్చున్న వెసులుబాటు ఉన్నా బఫర్‌జోన్‌లో అంతపెద్ద ఎత్తున మట్టిని నింపి కాంక్రీట్‌మయం చేయడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. ప్రస్తుతం బఫర్‌జోన్ పక్కన నిర్మాణాలకోసమంటూ 30 అడుగులు తోడినా పుట్టింగులు నిలబడని పరిస్థితి చూస్తే అసలు బఫర్‌జోన్ ఎక్కడవుందో ఏమేరకు చెరువును పూడ్చారో అన్నది బయటపడింది.

**గుట్టల్లో ఎఫ్‌టిఎల్ గుట్టేంటి..?**

ఇరిగేషన్‌శాఖ అధికారులు చెబుతున్న ప్రకారం చెరువుకు పడమరవైపు ఉన్న అటవీప్రాంతంలో పదెకరాల ఎఫ్‌టిఎల్ భూమి ఉన్నదట. ఆప్రాంతమంతా ఎత్తయిన గుట్టలతో కూడుకున్నది కావడంతో చెరువులోకి ఎంత నీరు వచ్చినా కొన్ని మీటర్లలో తప్ప ఎకరాల్లో మునిగే అవకాశమే లేదు. ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్న తూర్పు వైపే నీరు విస్తరించే అవకాశముండగా దాన్ని ఎఫ్‌టిఎల్ పరిధినుంచి తప్పించి పదెకరాల గుట్టలను ఎఫ్‌టిఎల్‌లో చేర్చడం వింతగావుంది. గత 15 సంవత్సరాల నుంచి ఉన్న గూగుల్ మ్యాపుల్లో కూడా చెరువు తూర్పువైపు ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోనే నీరు నిలిచింది తప్ప అధికారులు చెబుతున్న పదెకరాల్లో నీటి జాడేలేదు. తూర్పువైపుకు ప్రస్తుతమున్న బండ్‌ను తామే కట్టామని ఇరిగేషన్ ఎఇఇ చెప్పినా అసలు అధికారులు ఎప్పుడూ చెరువు వద్దకు వచ్చి సర్వే చేయలేదని, హద్దుగా ఒక్క దిమ్మెకూడా కట్టనివారు కోట్లాదిరూపాయల ఖర్చుతో బండ్ ఎలా కడతారని స్థానికులు ప్రశ్నిసున్నారు. ఈవిషయమై మరోమారు వివరణ కోరేందుకు ప్రయత్నించగా సదరు అధికారి సమాధానమివ్వడంలేదు. దీంతో ప్రేమావతిపేట పెద్దచెరువు ఎఫ్‌టిఎల్ మ్యాప్ నిర్ధారణలో ఏదో జరిగిందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

## పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



సమావేశంలో పాల్గొన్న సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రా, సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి కాంతి లాల్ సుభాష్

**చార్మినార్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :**

గణేష్ నిమజ్జనం సందర్భంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా అన్నారు. పాతబస్తీ ఫలక్‌నుమా ఏసిపి కార్యాలయంలో శనివారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా, సౌత్ ఈస్ట్ డిసిపి కాంతి కాల్ సుభాష్, దక్షిణ మండలం అడిషనల్ డిసిపి షేక్ జహాంగీర్‌లు పాల్గొన్నారు. దక్షిణ మండలం పరిధిలోని 12 పోలీస్ స్టేషన్లు, సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని 10 పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లతో కలిసి ఈ నెల 17వ తేదీన జరగనున్న శ్రీ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర బందోబస్తు, ఏర్పాట్లు గురించి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఫలక్‌నుమా ఏసిపి ఎన్.లక్ష్మీ నారాయణ రాజు, చార్మినార్ ఏసిపి పి.చంద్రశేఖర్, మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వరరావు, ఛత్రినాక ఏసిపి సిహెచ్ చంద్రశేఖర్‌తో పాటు ఇరవై రెండు పోలీస్ స్టేషన్లకు చెందిన సిఐలు పాల్గొన్నారు. కాగా ఛత్రినాక డివిజన్ పరిధిలో 858, ఫలక్‌నుమా డివిజన్ పరిధిలో 176, మీర్‌చౌక్ డివిజన్ పరిధిలో 93, చార్మినార్ డివిజన్ పరిధిలో 318 శ్రీ వినాయక విగ్రహాలను మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేశారు. దక్షిణ మండలం పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల పరిధులలో 1445 గణేష్ విగ్రహాలకు మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి పొంది ప్రతిష్టించారు.

## ఊహలకు జీవకళ స్పందన చిత్రాలు

- ప్రముఖ సినీనటుడు, మాజీ ఎంపి మురళీమోహన్



స్పందనకు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారాలు ప్రదానం చేస్తున్న మురళీమోహన్, రాజశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు తదితర అతిథులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :**

అద్భుత ఊహలకు జీవకళను జోడించి చిత్రించే ప్రతిభగల చిత్రకారిణి స్పందన అని ప్రముఖ సినీనటుడు, నిర్మాత, మాజీ ఎంపి ఎం.మురళీమోహన్ అన్నారు. ఎన్నో విభాగాల్లో ఆమె గీసిన చిత్రాలు చూపరులకు అందులోని అర్థం పరమార్థాన్ని కళ్లకుకట్టి చైతన్యపరుస్తాయని, ఆమె కుంచె నుండి అద్భుత చిత్రాలు జాలువాలాలని ఆకాంక్షిస్తూ స్పందనను ఎంతగానో అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో లయన్ డా. చిల్లా రాజశేఖర్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీనటుడు, నిర్మాత, మాజీ ఎంపి ఎం.మురళీమోహన్ విశిష్ట అతిథులు లంక లక్ష్మీనారాయణ, డా. రామరాజు శ్రీనివాసరావు, వి.వెంకటరావు, జె.సుధాకర్, కె.మృదుల, జివిఆర్ సంస్థ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి తదితరులతో కలిసి ప్రముఖ చిత్రకారిణి హైదరాబాద్‌కు చెందిన స్పందన వాసిరెడ్డిని ఘనంగా సన్మానించి అనుపోజు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారం ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు. సభకుముందు నాట్యగురు అర్చన, ఆమె శిష్యులు ఆద్య, వైష్ణవిల కూచిపూడి నృత్యప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించి అబ్బురపరిచింది.

## గణేష్ నిమజ్జన ఊరేగింపులో పాములతో చెలగాటం

**తార్నాక, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

భక్తి శ్రద్దలతో వేడులు జరుపుకోవలసిన గణేష్ నిమజ్జన ఊరేగింపులో గణేష్ మండప నిర్వాహకులు కొండచిలువతో విన్యాసాలు చేయించాడు. దీంతో విషయం తెలుసుకున్న లాలాగూడ పోలీసులు సదరు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అనంతరం పామును ఫారెస్ట్ అధికారులు వచ్చి తీసుకెళ్లారు. వివరాలిలా ఉన్నాయి. తార్నాక విజయపురి కాలనీలో అశీష్‌పురి అనే వ్యక్తి ప్రతిష్టించిన గణనాథుడి ఊరేగింపు శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ప్రజలను ఆకట్టుకునేందుకు వింత పోకడాలకు పోయి అఘోరా వేషాధరణ ఉన్న కొందరిని తీసుకొచ్చి పాము (కొండచిలువ)తో విన్యాసాలు చేయించాడు. ప్రజల మధ్యలో ఈ విదంగా విషసర్పంతో విన్యాసాలు చేస్తున్న విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు పామును పట్టుకొని వెళ్లారు. దీంతో పాముతో విన్యాసాలు చేయించిన వ్యక్తిపై అదేవిధంగా నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ విషయంపై ఇన్స్‌పెక్టర్ కరుణాకర్ రెడ్డిని వివరణ కోరగా ఫారెస్ట్ అధికారులు తమకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

## అపార్ట్‌మెంట్ నుంచి దూకి యువతి ఆత్మహత్య



రక్తపు మడుగులో సనాబేగం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:**

నగరంలో ఒక యువతి ఐదు అంతస్తుల అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం తీవ్ర కలకలం రేపింది. చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ మౌనిక తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రామ్‌నగర్‌లోని హరినగర్ ప్రాంతానికి చెందిన ముజామిల్ బేగ్ కుమార్తె సనాబేగం(26)కు తోఫి రెహ్మాన్‌తో 2021లో పెద్దకుదిర్చిన విధంగా వివాహం జరిగింది. కాగా 2023లో పిల్లలు పుట్టడం లేదనే కారణంగా ఇరువురు కుటుంబ సభ్యులు విడాకులు తీసుకున్నారు. దీంతో నాటి నుంచి నేటి వరకు తల్లిదండ్రుల వద్దే సనాబేగం ఉంటోంది. కాగా శనివారం హరినగర్‌లో బ్యాంక్‌లో పని ఉందని చెప్పి వెళ్లిన ఆమె సమీపంలోనే ఉన్న గిరిశిఖర అపార్ట్‌మెంట్ వద్దకు వచ్చి ఏకంగా ఐదో అంతస్తుపై కి ఫోన్ మాట్లాడుకుంటూ వచ్చింది. అప్పటికే అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వారించినా కూడా త్వరత్వరగా టెర్రస్‌పైకి ఎక్కి కిందకు దూకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, ఎస్ఐలు మౌనిక, నాగరాజు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీఆసుపత్రికి తరలించారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



## కాశెట్టి టౌన్‌షిప్ వినాయక్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

గణపతి పూజలో పాల్గొన్న సిఐ మహేష్ గౌడ్

**సదాశివపేట రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** సదాశిపేట కాశెట్టి టైన్షిప్ అసోసియేషన్ వినాయక్ ఆధ్వర్యంలో శనివారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సదాశివపేట సిఐ మహేష్‌గౌడ్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సిఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కులాలు మతాలకు అతీతంగా సోదరభావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమన్నారు. అనంతరం విగ్రహా కమిటీ సభ్యులు సిఐ మహేష్‌గౌడ్‌ను శాలువా పూలమాలతో సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వొగ్గ గణేష్ పాండు చంద్రశేఖర్ విట్టల్ సంఘశెట్టి సోంశెట్టి గోపాల్ శేఖర్ లాల్ బహదూర్ సింగ్ ప్రభు సంగమేశ్వర్ శివ శ్రీను తిరపతి మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## ఏచూరి ఆశయ సాధనకోసం ప్రతినబూనాలి

**కొడంగల్, సెప్టెంబర్14, ప్రభాతవార్త :** కొడంగల్ చౌరస్తాలో సిపిఎం కమిటీ అధ్వర్యంలో కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి చిత్రపటంకి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. నీ ఆశయాల సాధన కోసం కంకణ బంద్దులౌతామని కామ్రేడ్ అదే మా ఆశయం అక్ష్యం అన్నారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య, ఎం వెంకటయ్య మాట్లాడుతూ అయ న మరణం సిపిఎం వామపక్షాలకే కాదు యావత్ దేశానికే లోటు అని భారతదేశం ఒక రక్షకున్ని, సైదాంతిక నిబద్దతగల నేత మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంట్‌ఏరియన్‌ను కోల్పోయిందని అయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ సంక్లిష్ట పరిస్థి తులను ఎదుర్కోంటూన్న ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తూ అండగా నిలిచారని వారు గుర్తుచేశారు. విద్యాత్, భూపోరాటం సందర్భంలో కూడా అయన విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని తెలిపారు. ఏచూరి చూపిన బాటలో ప్రయాణించడం ద్వార అయన ఆశయాల సాధనకు ప్రతినబోనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపి ఎం నాయకులు అంజనేయ, సాయిలు, రాములు, అనంతయ్య, కొత్తూర్ చంద్రయ్య, రమేష్, బాబు, బలరాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

**యాచారం సెప్టెంబరు14, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామ సిపిఎం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు యోధుడు సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి చిత్రపటానికి పలువురు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. చందు నాయక్, సిపిఎం మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపిటిసి తావు నాయక్‌లు మాట్లాడుతూ...సీతారం ఏచూరి ఉన్నత కుటుంబంలో పుట్టి పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. తన ప్రసంగంతో పార్లమెంట్‌లో పేదల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారని వాటిని పరిష్కారం కోసం ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేవారిని అన్నారు. ఆయన ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కూడా అవార్డు పొందారని అలాంటి వ్యక్తి మరణం పేద ప్రజలకు బడుగు బలహీనవర్గాలకు దేశ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నుంచి అంచలంచలుగా సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన గొప్ప వ్యక్తి అన్ని అలాంటి వ్యక్తి మరణం కమ్యూనిస్టు అభిమానులు సామాజికవేత్తలు మేధావులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. కామ్రేడ్ సీతారం ఏచూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధమై పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు యాట రాజేందర్, కందుల శ్రీరాములు, వంకేశ్వరం యాదయ్య, సిపిఎం నాయకులు జంగయ్య, కుమార్, పంతు గణేష్, రాము, బుచ్చయ్య, సేవ, గ్రామపంచాయతీ కార్మికులు రాములు, లక్ష్మయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

**కడ్తాల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండలంలోని మైసిగండి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బొజ్జ గణపయ్య భక్తులచే విశేష పూజలు అందుకుంటున్నాడు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో గ్రామంలో భజనలు భక్తి పాటలతో కోలాటాలు, మహిళలు బతుకమ్మ పాటలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రామావత్ లక్ష్మణ్ ధూళి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి బిచ్చనాయక్, దుద్యనాయక్, అమ్రునాయక్, దశరథ్, శివ, రాజారాం, యాదగిరి, గోపి, ప్రవీణ్, కృష్ణ, లక్ష్మణ్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి బూర్గుల వర్ధంతి

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :** దక్షిణ తెలంగాణలో రూరల్ రింగ్ రోడ్డుకు హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రి షాద్‌నగర్ మొదటి ఎమ్మెల్యే బూర్గుల రామకృష్ణారావు పేరును ప్రభుత్వానికి ప్రతిపాదించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల ఛైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు వై యాదయ్యయాదవ్, బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, వీరేషప్ప, బాలరాజ్‌గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, బస్వం, విజయ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీం, మాజీ ఎంపీపీ వన్నడ ప్రకాష్‌గౌడ్, నేతలు లింగారం కుమార్‌గౌడ్, బూర్గుల అశోక్‌గౌడ్, కృష్ణశర్మ, ఖాదర్‌గోరి, ముబారక్‌ఖాన్, ఖదీర్, తుపాకుల శేఖర్, జాంగారి రవి, లింగారెడ్డిగూడ అశోక్, పుల్లారెడ్డి, మన్నెరవి, శ్రీనునాయక్, జాంగారి నర్సింహ్మా, అనంతం, శ్రీనివాస్, గోపాల్‌నాయక్, కృష్ణారెడ్డి, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి నివాళుల ర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు.

## 70ఏండ్లు నిండిన వారికి ఆయుష్మాన్ భారత్ అమోఘం

-ప్రధానికి పాలాభిషేకం చేసిన గోదావరి

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** 70 ఏండ్లు నిండిన ప్రతి భారతీయులకు (సీనియర్ సిటిజన్స్)లకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయుష్మాన్ భారత్ అమలు చేయడం హర్షణీయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పార్టీ నాయకులతో కలిసి గోదావరి అంజిరెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ 5లక్షల రూపాయల వరకు వర్తింప చేస్తూ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, మాణిక్‌రావు, కౌన్సిలర్ నాగరాజ్, కార్యలయ కార్యదర్శి దోమల విజయకుమార్, నాయకులు ద్వారకా రవి ప్రవీణ్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, మీనాగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, రాములు, మల్లేశం, బాలరాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలలో సిసి రోడ్డుకు భూమి పూజ

**రామచంద్రాపురం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని హిందూ శ్మశాన వాటికలో 20 లక్షల రూపాయలతో 100 మీటర్ల మేర నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి శనివారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ శ్మశాన వాటికలో అన్ని హంగులతో అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శ్మశానవాటికలో నూతన బోర్‌వెల్,, వెయిటింగ్ హాల్, గార్డెనింగ్, వాల్ పేయింటింగ్, కమాన్, శివుడి, కాటికాపరి విగ్రహాల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈ ప్రభు, నాయకులు సిఎం మల్లేష్, బుల్లా అశోక్, బల్ల నర్సింగ్‌రావు, సుంకుస్వామి, నర్సింహా, నాగరాజు, కృష్ణ, శిరోమణి ఎల్లం, నిఖిల్, రఫీ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొంగ్లూర్‌లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

-14 నుంచి 20వరకు సేవా కార్యక్రమాలు

**పుల్కల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం, హైద్రాబాద్, కమ్యూనిటీ సైన్స్ కళ్ళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొంగ్లూర్ గ్రామంలో శనివారం జతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా గ్రామంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా సంయుక్త కమిషనర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 14న ప్రారంభం అయిన శిబిరం ఈ నెల 20వ తారీఖు వరకు క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వారం రోజుల పాటు గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాన్ని పరిశుభ్రం చేస్తారన్నారు. కార్యక్రమంలో గొంగ్లూర్ తాజా మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, పంచాయితీ కార్యదర్శి మన్సూరేఖర్, విద్యార్థులు, గ్రామస్థులు హాజరయ్యారు.

## చరిత్రను వక్రీకరిస్తే ఉరుకోం

కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ

సీపీఐ జిల్లా కార్యదర్శి : మంద పవన్

**అక్కన్నపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

భూమి, భుక్తి, వెట్టి, చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని ఆ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య జరిగిన గొడవగా బిజెపి వక్రీకరిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలలో భాగంగా శనివారం అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో రైతాంగ సాయుధ పోరాట అమరులు వేముల నర్సింహులు, చీకట్ల ముత్తయ్య, జంగపెల్లి సాయిలు స్థూపాలకు మంద పవన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 4500 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి పోరాట స్పూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపైన పోరాటలు నిర్వహించాలన్నారు. సీపీఐ ఎప్పుడు పేదల పక్షణ పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు జాగిరి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎడల వనేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జేరిపోతుల జనార్దన్, మంద శ్రీనివాస్, సుదర్శనచారి, రాజు, పద్మ, సుధాకర్, శ్రీనివాస్, తిరుపతి, రాజయ్య, రవి, బిక్షపతి, అనంద్‌కుమార్, శ్రీధర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఘన సత్కారం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** టిపిసిసి నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్ శనివారం హైదారాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. సిద్దిపేట జిల్లాలో పాటు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని మహేష్‌కుమార్‌గౌడ్ సూచించినట్లు చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో వినాయకుడికి విశేష పూజలు



అల్లాదుర్గంలో హనుమాన్ ఆలయంలో వినాయకుడిని పూజిస్తున్న భక్తులు

**అల్లాదుర్గం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో వినాయక చవితిని పురష్కరించుకుని ప్రతిష్టించుకున్న గణనాథుడిని గ్రామ భక్తులు, ఉత్సవ కమిటి నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రైన అల్లాదుర్గంతో పాటు ముస్లాపూర్, చిల్వర్, కాయిదంపల్లి, చేవెళ్ల, ముప్పారం, బహిరన్‌దిబ్బ తదితర గ్రామాల్లో కొలువువీరిన లంబోదరుడిని గ్రామస్థులు నిత్యం భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి నిత్యం సాయంత్రం వేళలో భక్తులు విఘ్నేశ్వరుడికి పూజా కార్యక్రమలు నిర్వహిస్తూ సంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటలు ఆడుతూ ఏకదంతుడిని సేవిస్తున్నారు. అల్లాదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఆంజనేయస్వామి ఆలయంలో కొలువుదీరిన బొజ్జగణపయ్య భక్తులకు విశేషంగా ఆకర్షిస్తున్నాడు. శనివారం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఊజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షులు కే భూమయ్య, యూత్ సభ్యులు ఏ నరసింహులు, తులసీదాస్, బి ఈశ్వర్, మోహన్, కనకంటి నాగరాజు, వై సంతోష్, బి మహేష్, జంగం శ్రీకాంత్, బి బేతయ్య, బి రాందాస్, యం గోవర్దన్ గౌడ్, ఎం గణేష్, ఎం దుర్గేష్, ఏ ఆనంద్, కే నవదీప్, వై బన్నీ, ఎం శివ, ఎం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న మచ్చేందర్

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలో భజరంగ్ దళ్ వినాయకుడిని గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటి డైరెక్టర్ అనుముల మారుతి, నారాయనఖేడ్ తాజా మాజీ జడ్పీటిసి సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్, నాగల్‌గిద్ద మండల తాజీ మాజీ వైస్ ఎంపిపి పండరి యాదవ్, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, నమ్లిమేట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్‌రెడ్డి, నారాయణ ఖేడ్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కులవివక్ష, కులబహిష్కరణ కారకులను వెంటనే అరెస్టు చేయాలి : ఎమ్మార్పీఎస్ డిమాండ్

**రామాయంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

మెదక్ జిల్లాలో రోజురోజుకు దళితులపై అరాచకాలు పెరిగి పోతున్నాయని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ మండిపడ్డారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ జిల్లాలోని హవేళి ఘణపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన మాదిగలను గ్రామంలోని వినాయకుని వద్ద కొబ్బరికాయ కొట్టనివ్వలేదని, అదేవిధంగా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన మాదిగల మీద బోనాలపండుగ రోజు దాడి జరిగిందని, మనోహరాబాద్ మండలం గౌతోజిగూడెం గ్రామానికి చెందిన మాదిగ కుటుంబం డప్పు కొట్టడం లేదని కుల బహిష్కరణ జరిగిందని ఆయన అన్నారు. బాధితులకు న్యాయం చేయడంలో అధికారుల అలసత్వం కారణంగానే గ్రామాల్లో దళితుల మీద దాడులు, దౌర్జన్యాలు, కులబహిష్కరణలు పెరిగాయన్నారు. సంబంధిత అధికారులు బాధితులు ఫిర్యాదు చేయగానే స్పందించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. బాధితులకు అండగా నిలువాల్సిన అధికారులు రాజకీయ నాయకులు ప్రమేయంతో కేసులను నీరుగార్చే ప్రయత్నం జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు స్పందించి దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేసిన వారితోపాటు కుల బహిష్కరణకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులల్లో రాజకీయ నాయకులు తమ అధికార బలాన్ని ఉపయోగించి కేసులను నీరుగార్చే కుట్రలను తిప్పికొడుతామన్నారు. దళిత బాధితులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## బీజేపీ సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన

**కొల్చారం, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** ఏ గ్రామంలో చూసిన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కంటికి కనిపిస్తున్నాయని, ఇన్ని రోజులు కాంగ్రెస్, బీఆర్ఎస్ జెండాలు మోసినా మా బ్రతుకులు మారడం లేదని, బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు, సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జి వాల్దాస్ మల్లేష్‌గౌడ్, కొల్చారం మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్‌లు అన్నారు. శనివారం కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్థులు పెద్దఎత్తున స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్‌కు నీటి సరఫరా చేసి మోటారు, పైప్‌లైన్ కోసం మల్లేష్‌గౌడ్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదుకు ఏ గ్రామానికి వెళ్లిన అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. బీజేపీ పార్టీని గ్రామీణ ప్రాంత ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, మెదక్ ఎంపీ రఘునందన్‌రావుతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, ప్రజలకు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాని, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు అరుణ్‌గౌడ్, కృష్ణాగౌడ్, బీజేపీ నాయకులు కుర్మ మాణయ్య, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

-పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్

**జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ అన్నారు. శనివారం పట్టణంలోని బంజారా భవన్‌లో పిఆర్‌టియు రాష్ట్ర జహీరాబాద్, మొగుడంపల్లి, రాయికోడ్, ఝరాసంగం మండాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పిఆర్‌టియు టిస్ జహీరాబాద్ అధ్యక్షులు డాక్టర్ తులసిరామ్ రాథోడ్, మొగడంపలి, రాయికోడ్, ఝరాసంగం మండలాల పిఆర్‌టియు అధ్యక్షులుచంద్రు రాథోడ్, డి విఠల్, ఎల్ రత్నయ్యల అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌గోపాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ ప్రభు, పత్రిక సంపాదక సభ్యులుముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వరాలు, డి శ్రీనివాస్, నర్సయ్య, సురేందర్, బాలయ్య, ప్రదీప్ కుమార్, శివరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్జున్ చవాన్, నాగయ్యస్వామి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ బానోత్, సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్‌రావులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో విఠల్‌రెడ్డి, మంజ్యానాయక్, శ్రీశైలం, చిట్టి బాబు, యం శంకర్, నాగిశెట్టి, ఆనంద్, వెంకటేశం, తిరుమలేష్, అశోక్, కెవిఎస్ఎస్ ప్రసాద్, శివనారాయణ, ప్రమీల, రాజు, మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రణతి, పాండయ్య, మురళీదర్, తుకారామ్ చవాన్, ఎన్ ఆనంద్, ప్రశాంత్, యాదవులు, అమిత్ కుమార్, వేణుగోపాల్, యండి హుస్సేన్, బాగయ్య, సతీస్, హీరాలాల్ చవాన్, గోవర్దన్, స్వామిదాస్, నర్సింహారెడ్డి, జి రమేష్, శేఖయ్య, ఓంకార్‌స్వామి, దళ్‌సింగ్, జితేందర్ ప్రభు, రాచన్న, దేవిసింగ్ రాథోడ్, జైసింగ్ చవాన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి హోమాలు-భక్తులకు అన్నదానం

**పాపన్నపేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలో నవయువ సేవా సంఘం గణేష మండలి అధ్వర్యంలో శనివారం వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు దిగంబర శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణ మధ్య గణపతి హోమం నిర్వహించారు. లంబోదరుడి మండపానికి చేరుకున్న భక్తులకు అన్నదానం అందచేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్, నిటలాక్షప్ప, శ్రీకాంత్‌అప్ప, బిఆర్ఎస్ నాయకులు బాలాగౌడ్, గురుమూర్తిగౌడ్, నిర్వాహకులు సురేందర్ సింగ్, వికాస్, సాయి ప్రశాంత్, ఆంజనేయులు, నితిన్‌గౌడ్, విక్రం రాజు, సహదేవ్, రాజేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

**మార్కండేయ గణేష్ వద్ద...**

పాపన్నపేటలో మార్కండేయ గణేష్ మండపంలో భక్తులు ఏకదంతుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామానికి చెందిన కల్లేటి శ్రీనివాస్ దంపతుల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వల్లందేశీ శ్రీనివాస్, టైలర్ కిష్టయ్య, నగేష్, కొడపాక ఉమామహేశ్వరరావు, పల్లె లక్ష్మణ్, మధునాల అరవింద్, పల్లె ప్రసాద్, బీకొండ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో మాజీ మంత్రి



ఆదర్శనగర్‌లో గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త: పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో కొలువు దీరిన గణనాధుడిని శనివారం మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి నిర్వాహకులు, కలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాత ఆత్మహత్య కేసులో ...

రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్

**రామాయంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం సుతార్‌పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పున్న స్వామి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో పోలీసులు ఎట్టకేలకు ప్రాథమిక విచారణ జరిపి నిందితులపై కేసు నమోదు చేశారు. స్వామి ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వారిపై అత్యానేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు నాలుగు గంటల పాటు అంబులెన్స్ ముందు ధర్నా చేపట్టి, ఆ తర్వాత పోలీసులు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించిన సంగతి పాఠకులకు తెలిసిందే... తాజాగా శనివారం నాడు ఉదయమే గ్రామానికి చెందిన ప్రజలు రామాయంపేటకు చేరుకొని నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసేంతవరకు శవానికి పోస్టుమార్టం చేయనివ్వమని కరాఖండిగా పోలీసులకు చెప్పడంతో ఇద్దరు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులతో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరు నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తామని గ్రామస్తులకు సీఐ హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం స్థానిక సీఐ వెంకటరాజాగౌడ్ పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రైతు స్వామి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో ప్రాథమికంగా విచారణ జరిపి 9 మంది నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తర్వాత పూరినత విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నీటిలో మునిగి ఒక వ్యక్తి మృతి

**నర్సాపూర్ సెప్టెంబర్ 14. ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తున నీటిలో మునిగి ఒకవ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది, ఈసంఘటన వివరాలు ఎస్ఐ లింగం కథనం ప్రకారం ఇలా వున్నాయి......... ఆవంచ గ్రామానికి చెందిన గంటా శ్రీనివాస్(25) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తు జీవనం సాగించే వాడని తెలిపారు. ఈమేరకు తాను నడిపిస్తున్న ట్రాక్టర్ ను స్థానిక పెద్ద చెరవులో కడగటానికి తీసుకెళ్ళాడు ట్రాక్టర్ ను కడిగిన అనంతరం చెరువులో స్నానం చేస్తుండగా ప్రమాదశాత్తున చెరువులో పడ్డాడు. ఈత రాకపోవడంతోశ్రీనివాస్ నీటిలో మునిగి మృతి చెందాడని తెలిపారు. కాగా మృతుడి తల్లి గంట భూమమ్మ ఫిర్యాధు మేరకుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నర్సాపూర్ సెప్టెంబర్ 14. ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సఃఘటన ఈ నెల 13 న నర్సాపూర్ తూప్రాన్ రోడ్డులో గల అజయ్ కాంటా వద్ద చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు ఎస్ లింగం కథనం ప్రకారం వివరాలు.... చిలిపిచెడ్ మండలం రాందాస్ గ్రామానికి చెందిన ఎరుకలి రాములు గత కొన్ని రోజులుగా నర్సాపూర్‌లో ఉంటూ కూలీనాలీ పనుల చేసుకుంటు జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలో శుక్రవారం సాయంత్రం అజయ్ కాంటా వద్ద నుండి నడుచుకుంటు రోడ్డు దాటుతుండగా నర్సాపూర్ వైపు నుండి తూప్రాన్ వెళుతున్న నారాయణపూర్ గ్రామానికి చెందిన పెద్దింటి కృష్ణ తన ద్విచక్రవాహనం తో రాములుకు ఢీ కొట్టాడని తెలిపారు. ఈ ప్రమాదంలో రాములకు తీవ్ర గాయాలు కాగా నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమత్తం తరలించారు. ఇక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో అతనిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ రాములు మృతి చెందాడని తెలిపారు. మృతుడి రాములు బార్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు.

## తీవ్ర జ్వరంతో బాలిక మృతి

**నర్సాపూర్ సెప్టెంబర్ 14. ప్రభాతవార్త:** తీవ్రమైన జ్వరంతో ఏడెళ్ల బాలిక మృతి చెందిన సఃఘటన నర్సాపూర్‌పట్టణంలోని శివాలయంవీధిలో చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాల్లోకి వెళితే ...నర్సాపూర్‌పట్టణంలోని శివాలయం వీధిలో నివాసముంటున్న జింకల నర్సింగ్ లహరి దంపతుల కూతురు సహస్ర (7) గత మూడు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుంది. ఈమేరకు స్థానిక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించారు. ఆయినా జ్వరం తగ్గక పోవడంతో రక్త కణాలు తగ్గి పోయి పరిస్తితి విషమించింది. ఈమేరకు తల్లిదండ్రులు మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసెళ్ళగా అక్కడి డాక్టర్లు పరీక్షించి బాలిక పరిస్థితి విషమించిందని చేతులెత్తివేయడంతో మార్గ మధ్యలో నేమృతి చెందినట్లు కాలనీ వాసులు తెలిపారు. మృతి చెందిన బాలిక సహస్ర నర్సాపూర్‌లోని డాన్‌బాస్కో స్కూల్‌లో 1 వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. సహస్ర మృతి చెందడంతో శివాలయం వీధిలోని కాలనీలో విషాద చాయలు అలుముకున్నాయి, కాగా తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగి పోయారు.

## ప్రైవేటు స్కూల్ పై దాడి చేసిన వారిపై రేసు నమోదు

**నర్సాపూర్ సెప్టెంబర్ 14. ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని డాన్‌బాస్కో స్కూల్ లో శనివారం ఉదయం కొందరు నర్సాపూర్ చెందిన వ్యక్తులు స్కూల్‌లోకి అక్రమంగా ప్రవేశించి కిటికి అద్దాలను, వాటర్ బాటిళ్లను టీచర్ల యొక్క సెల్ ఫోన్‌లను ధ్వసం చేశారు ఈ విషయమై డాన్‌బాస్కో స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నబిత్తిరి మేఘన నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లోఁ ఫిర్యాధు చేశారు, ప్రిన్సిపాల్ మేఘన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్(అర్బన్ ప్రెస్ క్లబ్) కార్యాలయాన్ని శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. కార్యాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని అర్బన్ కమిటీని అశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానన తెలిపారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సంపత్‌రెడ్డి, రాజనర్సు, సోమిరెడ్డి, ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు రంగాచారి, ప్రతినిధులు ఆకుల పాండు, అరుణ్, సంజీవరెడ్డి, రంగధాంపల్లి శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మజ్జు, జైపాల్‌రెడ్డి, సతీష్, స్వామిగౌడ్, అరుణ్, సంతోష్, శ్రీకాంత్, మహేష్, రమేష్, శ్రీనివాస్, అంకుష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పున్నస్వామి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం...

బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి

**రామాయంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

రామాయంపేట మండలం సుతార్‌పల్లి గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్న స్వామి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమైన విషయమని, ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆపార్టీ రాష్ట్ర నాయకులు, ఇఫ్కో మాజీ డైరెక్టర్ ఎం. దేవేందర్‌రెడ్డి, జిల్లా నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. పున్న స్వామి మరణ వార్త తెలుసుకొని వారు సుచిత్ర లోని రష్ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ నాయకుడు అందె కొండల్‌రెడ్డి ఉన్నారు.

## బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి సహకారంతో అప్పాజిపల్లిలో బోరు త్రవ్వకం

**కొల్చారం, సెప్టెంబర్14 ప్రభాతవార్త:**

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు శ్రీ రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో అప్పాజిపల్లి గ్రామంలో బోర్ వేయడం జరిగింది. కొల్చారం మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి సకారంతో అప్పాజిపల్లి గ్రామ ప్రజల కోరిక మేరకు బోరు వేయడం జరిగింది, నీరు కూడా పుష్కలంగా పడటంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేసి రఘువీరారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, అప్పాజిపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు కలాలి నవీన్‌గౌడ్, బీజేపీ నాయకులు రంగాగౌడ్, కన్నెబోయిన నర్సింలు, భాగయ్యల కిష్టయ్య, పోచయ్య, సదాల మల్లేశం, కన్నెబోయిన కృష్ణ, అశోక్, నారాయణ, దకన్నోల పోచయ్య పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా శ్రీలత

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని మోడల్ స్కూల్‌లోని ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ శుక్రవారం బదిలీ అయ్యారు. పాఠశాల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీ ఇదే మొదటిసారి. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ విఠల్ నాయక్ జిన్నారం మండలానికి, ఇతర ఉపాధ్యాయులు ఆయాల పాఠశాలలకు బదిలీపై వెళ్లారు.